తెలుగు దినపత్రిక
jayabheridaily.com
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 216
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
మంగళవారం 19-03-2024



KISHAN COMPUTERS
SALES & SERVICE
Computers, Laptop Repair
Mother Board Repair,
Printers Repair,
Catrige Refilling,
New Catriges,
Ink Bottles, Accessories
Near MRO Office, Opp. Shamirpet Lake,
Shamirpet Mandal, Medchal Dist.
Cell: 80994 82143, 99488 05009




## సుప్రీంకోర్టుకు కవిత

జయభేరి, న్యూఢిల్లీ, మార్చి 18

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తనను ఈడీ అక్రమంగా అరెస్ట్ చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టులో సోమవారం రిట్ పిటిషన్ దాఖలు చేశారు. సర్వోన్నత న్యాయస్థానంలో విచారణ జరుగుతుండగానే.. తనను అక్రమంగా అరెస్ట్ చేశారని పిటిషన్ లో పేర్కొన్నారు. దర్యాప్తు సంస్థ కోర్టు ధిక్కరణకు పాల్పడినట్లు భావించి.. తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతివాదిగా ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ ను చేర్చారు. ఈ మేరకు కవిత తరపు న్యాయవాది ఆన్ లైన్ లో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను మంగళవారం సుప్రీంకోర్టు విచారించనుంది. అటు, కవితను ఈడీ రెండో రోజు విచారించనుంది. ఆమెతో పాటు కవిత భర్త అనిల్, వ్యక్తిగత సిబ్బందిని సైతం ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారుకాగా, తొలి రోజు విచారణలో కవితపై ఈడీ ప్రశ్నల వర్షం కురిపించింది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పలు అంశాలపై ఈడీ అధికారులు ఆమెను ప్రశ్నించారు. కవిత కొనుగోలు చేసిన

...మిగతాది 2 లో




## ఈసీ కీలక నిర్ణయం..

- బెంగాల్ డీజీపీ సహా 6 రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులపై..

జయభేరి, న్యూఢిల్లీ, మార్చి 18

ఈసీ కీలక నిర్ణయం, బెంగాల్ డీజీపీ సహా 6 రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులపై వేటుబెంగాల్ డీజీపీ సహా 6 రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులపై వేటులోక్సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. మరికొన్ని రోజుల్లో లోక్సభ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆరు రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులపై ఈసీ వేటు వేసింది. ఉత్తర్రప్రదేశ్, బిహార్, గుజరాత్, ఝార్ఖండ్, హిమాచల్ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులను తొలగించాలని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. వారితో పాటు పశ్చిమ బెంగాల్ రాష్ట్ర డీజీపీపై సైతం ఈసీ వేటు వేసింది. బాధ్యతల నుంచి తప్పించాలని తాజా ఆదేశాలలో పేర్కొంది. బృహన్ముంబయి మున్సిపల్ కమిషనర్ ఇక్బాల్సింగ్ చాహల్తో పాటు అడినషనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లను సైతం బాధ్యతల నుంచి తొలగించాలని

...మిగతాది 2 లో



## తెలంగాణ గవర్నర్ తమిళిసై రాజీనామా

జయభేరి, చెన్నై, మార్చి 18:

తెలంగాణ గవర్నర్ తమిళిసై తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సోమవారం తన రాజీనామా లేఖను పంపారు. అలాగే, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి కూడా ఆమె రాజీనామా చేశారు. కాగా, వచ్చే ఎన్నికల్లో తమిళిసై తమిళనాడు నుంచి పోటీ చేస్తారని సమాచారం. చెన్నై సెంట్రల్ లేదా తూత్తుకుడి నుంచి తమిళిసై లోక్ సభకు పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. సోమవారం సాయంత్రం తమిళిసై చెన్నైకి వెళ్తారని రాజ్ భవన్ వర్గాలు వెల్లడించాయి. కాగా, 2019 సెప్టెంబర్ 8న తమిళిసై తెలంగాణ గవర్నర్ గా పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ గానూ అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. గవర్నర్ పదవి చేపట్టక ముందు ఆమె తమిళనాడు బీజేపీ అధ్యక్షురాలిగా వ్యవహరించారు. తాజాగా, లోక్ సభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో తమిళిసై ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. దీని కారణంగానే ఆమె గవర్నర్ పదవికి రాజీనామా చేశారని సమాచారం.



# దోచుకున్న ఎవ్వరిని వదిలిపెట్టం

### తెలంగాణ డబ్బు ఇప్పుడు ఢిల్లీ చేరుతోంది
### ఎన్నికల తర్వాత బీఆర్ఎస్, కాంగ్రెస్ పని అయిపోతుంది
### బిజెపి విజయ సంకల్ప సభలో ప్రధాని నరేంద్ర మోదీ

జయభేరి, కరీంనగర్, మార్చి 18

పదేళ్ల పాలనలో తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో బీఆర్ఎస్ ఆడుకుందని ప్రధాని మోదీ మండిపడ్డారు. సోమవారం జగిత్యాలలో జరిగిన బీజేపీ విజయ సంకల్ప సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తొలుత తెలుగులో ప్రసంగం ప్రారంభించిన మోదీ బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజల్లో ఉత్సాహం నింపారు. ఈ సభకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, సీనియర్ నేతలు బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, ఇతర కీలక నేతలు హాజరయ్యారు. రాష్ట్రంలో బీజేపీకి మద్దతు పెరిగిందన్న మోదీ.. మే 13న తెలంగాణ ప్రజలు కొత్త చరిత్ర సృష్టించబోతున్నారని అన్నారు. 'దేశంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయం. భారత్ అభివృద్ధి చెందితేనే తెలంగాణలోనూ అభివృద్ధి జరుగుతుంది. బీఆర్ఎస్ పై ప్రజలకు ఉన్న ఆగ్రహం గత అసెంబ్లీ ఎన్నికల్లో బయటపడింది. తెలంగాణ అభివృద్ధికి రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. మాకు అధికారం కంటే ప్రజా సంక్షేమమే ముఖ్యం.' అని మోదీ పేర్కొన్నారు.ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీఆర్ఎస్ పని అయిపోతుందని మోదీ అన్నారు. పదేళ్ల పాటు బీఆర్ఎస్ తెలంగాణను దోచుకుంటే.. ఇప్పుడు కాంగ్రెస్ రాష్ట్రాన్ని ఏటీఎంలా మార్చుకుంటోందని మండిపడ్డారు.రాష్ట్రాన్ని దోచుకున్న వారిని తాము వదిలిపెట్టమని స్పష్టం చేశారు. 'తెలంగాణలో బీజేపీ అధికారంలో ఉంటే ఎంతో అభివృద్ధి చెంది ఉండేది. పసుపు రైతులను బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎన్నడూ పట్టించుకోలేదు. బీజేపీ ప్రభుత్వం పసుపు రైతులకు ఎంతో మేలు చేసింది. బీఆర్ఎస్ పై అవినీతి ఆరోపణలు చేసిన కాంగ్రెస్ ఇప్పుడు ఆ ఫైల్స్ పక్కన పెడుతోంది. కాళేశ్వరం అవినీతిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కయ్యాయి. బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెస్ దర్యాప్తు చేయడం లేదు. లిక్కర్ స్కాంలోనూ బీఆర్ఎస్ కమీషన్లు తీసుకుంది. ఢిల్లీలో కుటుంబ పార్టీల పెద్దలకు తెలంగాణ నుంచి డబ్బులు వెళ్తున్నాయి. దేశంలో ఏ దోపిడీ పరిశీలించినా.. దాని వెనుక కుటుంబ పార్టీలే ఉన్నాయి. 2జీ స్పెక్ట్రమ్ కేసులో డీఎంకే పేరు బయటకు వచ్చింది. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్

...మిగతాది 2 లో

## దానంపై అనర్హత ఓటు వేయండి

- స్పీకర్ ను కలిసిన గులాబీ నేతలు



జయభేరి, హైదరాబాద్, మార్చి 18

ఎమ్మెల్యే దానం నాగేందర్ పై అనర్హత వేటు వేయాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు స్పీకర్ ను కలిశామని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. స్పీకర్కు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల్లో పాడి కౌశిక్ రెడ్డితో పాటు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, బండారు

...మిగతాది 2 లో



## ఫెయిర్ అండ్ ఫ్రీ ఎలక్షన్ నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ ఇలా త్రిపాఠి.

జయభేరి, ములుగు:

పార్లమెంట్ ఎలక్షన్ ఫెయిర్ అండ్ ఫ్రీ ఎలక్షన్ గా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి, రిటర్నింగ్ అధికారిని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రా తో కలసి ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి, వి ఎస్ టి, సెక్టార్ అధికారులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై మొదటి దశ శిక్షణ సమావేశం

...మిగతాది 2 లో

## ప్యాకేజీల కోసం కాదు ప్రజా సేవ కోసమే..

- స్పష్టం చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



జయభేరి, హైదరాబాద్ మార్చ్ 18

ప్యాకేజీల కోసం కాదు.. ప్రజా సేవ కోసమే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో ఇవాళ పార్టీలో చేరుతున్నట్లు ఆర్ఎస్పీ ప్రకటించారు. తెలంగాణ భవన్లో జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులర్పించి అనంతరం ఆర్ఎస్పీ మీడియాతో మాట్లాడారు.తెలంగాణ

...మిగతాది 3 లో

## బరువు తగ్గిందా..! లెక్క తప్పిందా..?

- నమ్మకస్తులుకే నామినేటేడ్ పదవులు
- శ్రీధర్ బాబు మార్క్ రాజకీయం
- ...వెన్ను పోటు దారుల్లో భయం
- పార్లమెంట్ ఎన్నికల తర్వాత ప్రక్షాళనకు శ్రీకారం



జయభేరి, కమాన్ పూర్:

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బరువు తగ్గి లెక్క తప్పినట్టు ఊహాగానాలు వస్తున్నాయి. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 37 కార్పోరేషన్ పదవులను చూస్తే పార్టీ కోసం కష్టపడి నమ్మకం ఉన్నా వ్యక్తులకే పదవులు కట్టబెట్టారు అని తెలుస్తోంది.. స్థానిక మంథని నియోజకవర్గం నుంచి

...మిగతాది 2 లో

## మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం

జయభేరి, హైదరాబాద్, మార్చి 18:

హైదరాబాద్ లో ఘోరమైన ఘటన చోటు చేసుకుంది. మూడేళ్ల ఓ చిన్నారిపై 13 ఏళ్ల బాలుడు అత్యాచారం చేసిన ఘటన సరూర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఓ కాలనీలో పక్క పక్క పోర్షన్లలో రెండు కుటుంబాలు అద్దెకు ఉంటున్నాయి. ఆదివారం సాయంత్రం ఓ కుటుంబానికి చెందిన చిన్నారి ఆ ఇంటి మేడపైన ఆడుకుంటోంది. అదే సమయంలో మరో కుటుంబానికి చెందిన బాలుడు వెళ్లి చిన్నారిపై అత్యాచారం చేసినట్లుగా సరూర్ నగర్ పోలీసులు తెలిపారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని బాలుడిని అదుపులోకి తీసుకున్నారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ కేసులో నిందుతుడు, బాధితురాలు మైనర్లు అయినందున కేసు వివరాలను పోలీసులు పూర్తిగా బహిర్గతం చేయలేదు. ఈ కేసులో పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## దోచుకున్న ఎవ్వరిని వదిలిపెట్టం

పేరు ఉంది. ఇప్పుడు అలాంటి పార్టీల జాబితాలో బీఆర్ఎస్ చేరింది.' అంటూ మోదీ తీవ్ర ఆరోపణలు చేశారు. విమర్శలుదేశంలో లోక్ సభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైందని.. గడిచిన 3 రోజుల్లో రెండుసార్లు తెలంగాణకు వచ్చానని ప్రధాని మోదీ తెలిపారు. 'రానున్న ఎన్నికల్లో బీజేపీకి దేశవ్యాప్తంగా 400కు పైగా సీట్లు రావడం ఖాయం. తెలంగాణ ప్రజలు మార్పు కోరుతున్నారు. రాష్ట్రంలో బీజేపీకి బలం పెరుగుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ తగ్గుతున్నాయి. నేను భారతమాత పూజారిని. తెలంగాణ ప్రజలు వికసిత్ భారత్ కు ఓటు వేయబోతున్నారు. ఇక్కడ బీజేపీకి ఎన్ని సీట్లు వస్తే అంత పవర్ నాకు వస్తుంది. దేశంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయం.' అని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రధాని మోదీ ఇటీవల మల్కాజ్ గిరి లో జరిగిన రోడ్ షో ఎన్నికల శంఖరావం పూరించిన విషయం తెలిసిందే. సౌత్ మిషన్ ఆపరేషన్ లో భాగంగా ఆయన తెలుగు రాష్ట్రాల్లో వరుస పర్యటనలు చేస్తున్నారు. ఇప్పటికే పలు విడుతలుగా తెలంగాణ పర్యటించిన మోదీ తాజాగా నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో భాగమైన జగిత్యాల బహిరంగ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ పై విరుచుకుపడ్డారు. తెలంగాణలోని కాళేశ్వర ప్రాజెక్టులో భారీగా అవినీతి జరిగిందనీ, బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెస్ ఎందుకు ఫిర్యాదు చేయడం ఆరోపించారు. ఈ రెండు పార్టీలు తనను దూశించడమే ధ్యేయంగా పెట్టుకున్నాయని మోడీ కాంగ్రెస్, బీఆర్ఎస్ లనుద్దేశించి అన్నారు. తెలంగాణను దోచుకున్నవారిని ఎవరినీ వదలం అంటూ మోడీ ఘాటుగా రియాక్ట్ అయ్యారు. పోలింగ్ రోజు దగ్గరపడుతున్న కొద్దీ తెలంగాణలో బీజేపీ ప్రభంజనం కనిపిస్తోందని ఆయన అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రక్షాళన అవుతాయని వ్యాఖ్యానించారు. పొరుగున ఉన్న కరీంనగర్ లోక్ సభ నియోజకవర్గంపై కూడా ఈ సభ ప్రభావం చూపుతుందని మోదీ భావిస్తున్నారు. ప్రస్తుతం కరీంనగర్, నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గాలు బీజేపీ ఖాతాలో ఉన్నాయి.2019 లోక్ సభ ఎన్నికల్లో మొత్తం 17 లోక్ సభ స్థానాలకుగాను నాలుగింటిని గెలుచుకున్న ఆ పార్టీ దక్షిణాదిలో పట్టు సాధించేందుకు ప్రస్తుత బలం పెంచుకోవాలని చూస్తోంది. గతవారం హైదరాబాద్ లోని మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గంలో రోడ్ షో నిర్వహించిన మోడీ.. నాగర్ కర్నూల్ లో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. తెలంగాణ పర్యటన అనంతరం ఆయన కర్ణాటకలోని బహిరంగ సభ హాజరుకానున్నారు.

తెలంగాణలో అత్యధిక స్థానాలకు కైవసం చేసుకునేందుకు బీజేపీ పక్కావ్యూహంతో ముందుకువెళ్తోంది. దీనిలో భాగంగా జగిత్యాల వేదికగా బీజేపీ విజయసంకల్ప సభను నిర్వహించింది. జగిత్యాల విజయసంకల్ప సభలో బీఆర్ఎస్, కాంగ్రెస్లపై మండిపడ్డారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్రెడ్డి. తెలంగాణను దోచుకున్నది చాలదన్నట్లు మద్యం కుంభకోణంతో తెలంగాణ పరువు తీశారని ధ్వజమెత్తారు. తెలంగాణ సమాజం తలదించుకునేలా..కేసీఆర్ కుటుంబం వ్యవహరించిందంటూ మండిపడ్డారు. పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకుందని.. కేసీఆర్ కుటుంబం భారీగా అవినీతికి పాల్పడిందని తెలిపారు. తెలంగాణను దోచుకున్నది చాలక.. ఢిల్లీ వెళ్లి లిక్కర్ స్కామ్ చేశారంటూ విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ బాటలోనే నడుస్తోందని విమర్శించారు కిషన్రెడ్డి. వందరోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి.. మాట తప్పిందని మండిపడ్డారు. ఒకటో, రెండో గ్యారంటీలు అమలు చేసి..మొత్తం చేశామని అబద్ధాలు చెప్పడం కాంగ్రెస్కే చెల్లుందని ఆరోపించారు కిషన్రెడ్డి. గ్యారంటీల కాంగ్రెస్ మోసం చేసిందంటూ విమర్శించారు.నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకుసాగుతుందని కిషన్ రెడ్డి తెలిపారు. ఆర్టికల్ 370 రద్దు నుంచి..రామమందిరం నిర్మాణం వరకు ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు.

## దానంపై అనర్హత ఓటు వేయండి

లక్ష్మారెడ్డితో పాటు పలువురు నాయకులు ఉన్నారు. ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం రాజ్యాంగాన్ని గౌరవిస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని కోరారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం మూడు నెలల్లో దానం పై అనర్హత వేటు పడటం ఖాయమన్నారు. ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీ లోకి వెళ్ళటం సమంజసం కాదని పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి గతంలో పార్టీ మారిన వాళ్ళని రాళ్లతో కొట్టండి అంటూ చెప్పాడని గుర్తుచేశారు. అదే రేవంత్ రెడ్డి దానం ను బీడీలు అమ్ముకునే వాడు అని చెప్పాడని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ లో చేర్చుకున్నారు అదే బీడీలు అమ్మిస్తారా? అని ప్రశ్నించారు. మూడు నెలలో పార్టీ మారిన వాళ్లపై చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టు చెప్పిందన్నారు. నోరు ఉందని ఏది పడితే అది మాట్లాడటం సరికాదని తెలిపారు. మేము ఒక అడుగు వెనకడుగు వేశాం అంటే నాలుగు అడుగులు ముందుకు వేస్తామన్నారు. రేవంత్ రెడ్డి ఐదేళ్లు సీఎంగా ఉండొచ్చన్నారు. అయితే బీఆర్ఎస్ నేతల పై కాంగ్రెస్ పార్టీకి చెందిన పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శించారు. పదేళ్ల పాటు విచ్చలవిడిగా ఫిరాయింపులను ప్రోత్సహించింది కేసీఆర్ కాదా..? అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్, టీడీపీ, బీఎస్పీ చివరకు సీపీఐ ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టి బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకోలేదా..? అని మండిపడ్డారు. తెలంగాణ పునర్ నిర్మాణం పేరుతో శాసనసభ్యులను చేర్చుకున్నది మీరు కాదా..? పదేళ్లలో ఇతర పార్టీల నుంచి మొత్తం 39 మంది ప్రతిపక్ష ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ చేర్చుకుందని ఎమ్మెల్యే తెలిపారు. 2014లో 23 మంది ప్రతిపక్ష ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ చేర్చుకుందని.. ఇందులో టీడీపీ నుంచి 12 మంది, కాంగ్రెస్ నుంచి ఐదుగురు, వైసీపీ నుంచి ముగ్గురు, బీఎస్పీ నుంచి ఇద్దరు, సీపీఐ నుంచి ఒకరిని చేర్చుకున్నారని ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి తెలిపారు. 2018లో 16 మందిని చేర్చుకోలేదా..? అని ప్రశ్నించారు. కేటీఆర్, హరీష్రావు ప్రతిపక్ష ఎమ్మెల్యేల ఇళ్ల చుట్టూ తిరిగి ప్రలోభ పెట్టింది మరిచిపోయారా అని అన్నారు. ప్రభుత్వాన్ని కూల్చడానికి బీఆర్ఎస్, బీజేపీ కుట్రలు చేశాయని ఆరోపించారు. ప్రమాణస్వీకారానికి ముంది కడియం శ్రీహరి ప్రభుత్వం కూలిపోతుందన్నారు.. త్వరలో కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతాడని కేటీఆర్ అనలేదా...? అని ప్రశ్నించారు.

## ఫెయిర్ అండ్ ఫ్రీ ఎలక్షన్..

నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భారత కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను పాటించాలని అన్నారు. ములుగు నియోజకవర్గంలో పార్లమెంట్ ఎలక్షన్ కోసం 36 సెక్టార్లను ఏర్పాటు చేశామని ప్రతి సెక్టార్ కు ఒక సెక్టార్ అధికారిని నియమించామని తెలిపారు.ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన విధివిధానాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని వాటిని తూ.చా తప్పకుండా పాటించాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంట్ ఎలక్షన్ కోసం నోటిఫికేషన్ ఏప్రిల్ 18వ తేదీన విడుదల చేస్తుందని ఏప్రిల్ 18వ తేదీ నుంచి ఏప్రిల్ 20వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుందని, నామినేషన్ల పరిశీలన ఏప్రిల్ 26వ తేదీన జరుగుతుందని నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 29వ తేదీ వరకు అవకాశం ఉంటుందని మే 13వ తేదీన పోలింగ్ జరుగుతుందని , కౌంటింగ్ జూన్ 4వ తేదీన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రచారంలో భాగంగా కుల, మత, వర్ణ, వర్గం, ప్రాంతాలపై విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం అని ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడడం తప్పుడు ప్రచారం చేయడం ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం నేరమని అలాంటి ప్రచారాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించడం కోసం జిల్లాలో ఎంసిసి సర్వేలెన్సు బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ప్రజలు స్వయంగా 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు గాని సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. సి విజిల్ యాప్ లో ఫిర్యాదు చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయికి చేరుకొని వచ్చిన ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీలకు రాజకీయ నాయకులకు సంబంధించిన వాల్ రైటింగ్ ఫ్లెక్సీలు ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో రైల్వే స్టేషన్ బస్టాండ్ పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్రాంతాలలో 48 గంటల వ్యవధిలోను అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో తొలగించాలని కలెక్టర్ ఆన్నారు. సెక్టర్, నోడల్ అధికారులు సంబంధిత పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని సమస్యలు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.


# జంపు జిలానీల భరతం పట్టు..

## జెండాలు మారిన నేతలకు కర్రు కాల్చి వాత పెట్టు..
## రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి!
## పార్టీలు మారుతున్న నేతలు.. ప్రజలకు తప్పని తిప్పలు..

**రాక్షస మూకలు మళ్లీ తెలంగాణని చెరపట్టడానికి ఊసరవెల్లుల మారుతున్నాయి. దోపిడి దొంగల ముఠా ఏకమై మళ్ళీ తెలంగాణ సంపదలను కొల్లగొట్టడానికి కూటములుగా ఏర్పడుతున్నాయి... నియంతృత్వ నిరంకుశ పాలకుల మెడలు వంచి నైజామో.. నీ ఘోరీ కడుతం కొడుకో ...అన్న ఈ నేలపైనే ఎన్ని రాజకీయ పార్టీలు... పూటకో జెండా కప్పుకొనే నేతలకు మాటలకు నోరా అది పెంట గడ్డ అన్న సోయి లేకుండా పోయింది .చిలక పలుకులు పలుకుతుంటే తెలంగాణ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. స్వార్థపూరిత అవకాశవాద రాజకీయాలు హెచ్చు మీరుతున్నాయి. మొన్నటి వరకు జై తెలంగాణ అన్నవాళ్లే నేడు జై భారత్ మాత, జై మోడీ అంటూ జాతీయవాదాన్ని అందుకుంటున్నాయి. సిగ్గు ఎగ్గు లేకుండా ,బహుజనులను ఉద్ధరిస్తానని చెప్పి దొరల పంచెన చేరుతున్నాయి. అధికారం కోసం ఎవ్వరినైనా తాకట్టు పెట్టి వాళ్ళ రక్తం తాగి కోర్కెను తీర్చుకోవడానికి జంపు జిలానీలు క్యూ కడుతున్నారు. బహుజనులు మల్ల ఒక్కసారి బలి పశువుల మారక తప్పదేమో.. ఆలకించండి... మనోవేదనతో రాస్తున్న జయభేరి కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ సమగ్ర రాజకీయ నివేదన అక్షరాస్త్రం.. చదవండి మీ అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టినట్టు చెప్పండి...**

✍ జయభేరి, హైదరాబాద్ :

**సిగ్గు ఎగ్గు లేదు!? మానం మర్యాద అసలు ఉండదు!? ప్రజలు ఏమనుకుంటారో అన్న సోయి కూడా పట్టదు. ఏది ఏమైతేనేం, అధికారం మాకు దక్కాలే!? గెలిచే పార్టీ జెండా కప్పుకోవాలే.? చీము, నెత్తురు ఉన్న కాసేపు నాలుకను మడత పెట్టి జై తెలంగాణ అన్న నోర్లు ఇప్పుడు జై భారత మాత, జై మోడీ అంటూ బుద్ధిగా పద్ధతిని మార్చుకుంటున్నాయి. మేడ్చల్ నియోజకవర్గంలో మొన్నటివరకు కేసీఆర్ నేతృత్వంలో పదవులు అనుభవించి, మంత్రిగా మున్సిపల్ చైర్మన్ గా కొలువులు సిగ్గు లేకుండా కులికి ఇవ్వాలా నై కేసీఆర్ అంటూ జై మోడీ పదమెత్తుతున్న అవకాశవాద స్వార్థ రాజకీయ నాయకులను ఏమనాలి!? ఒక మేడ్చల్ నియోజకవర్గం లోనే కాదు వరంగల్ వర్ధన్నపేట రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆరూరి రమేష్ బిజెపి తీర్థం పుచ్చుకొని కొత్తగా భారత్ మాతాకీ, వందేమాతరం అంటూ నానా ఇబ్బంది పడుతున్నాడు. కెసిఆర్ సంకన చేరిన ఈ రాక్షస బల్లులే మళ్లీ బిజెపి కండువా కప్పుకుని కునీరాగాలు తీస్తున్నాయి... ఇలాంటీ సమయంలో ప్రజలు జాగ్రత్తగా నిబద్ధతతో నిజాయితీగా ఉండాల్సిన తరుణంఏర్పడుతుంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు అవగాహన కల్పించడం మీడియా బాధ్యత ఎంతైనా ఉంది.**




అన్ని గాలికి వదిలేసి అధికారం కోసం ఏ జెండా అయినా కప్పుకునే నీచ నికృష్ట దౌర్భాగ్య అష్ట దరిద్రపు రాజకీయ నాయకుల ఫోటోలకు ఓట్లు వేస్తారో... చెప్పు దెబ్బలు కొడతారో... ప్రజలే ఆలోచించుకోవాలి. నిర్ణయించుకోవాలి నిజాయితీగా ఓటును వినియోగించుకోవాలి.

**తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దగ్గర్నుంచి జై తెలంగాణ అంటూ కేసిఆర్ సంకన చేరిన వాళ్లు ఇవాళ కెసిఆర్ కు బద్ధ శత్రువులుగా మారి అధికార కాంగ్రెస్ పార్టీలోకి కొందరు వెళుతుంటే మరికొందరు బిజెపి తీర్థం పుచ్చుకోవడానికి ఆలోచించి ఆలోచించి అనేక తప్పులు చేసి,కేసులు భూకబ్జాలు అక్రమ సంపాదన దోచుకున్న వాళ్లంతా బిజెపిలోకి వలస వెళ్తున్నారనే వాదనలు గట్టిగా వినపడుతున్నాయి.**

ఇక బిజెపి మతపరమైన రాజకీయ పోకడలు నిర్మించుకుంటుంటే.. ప్రజలు జై భరతమాత, వందేమాతరం అన్న స్లోగన్ కు ఇష్టపడి జై భారతమాత అంటుంటే దేశం మొత్తం బిజెపి ఉంటుంది అన్న సంకేతాలు బలంగా వినపడుతున్నాయి అనుకుంటున్నా బీజేపీ పార్టీకి, గత శాసనసభ ఎన్నికల్లో ఎన్ని సీట్లు వచ్చాయో ఇంకా అర్థం కాకపోతే వారికి మరెవరు చెప్పాలి. అలాగే పది సంవత్సరాలు కేసీఆర్ ను భరించిన తెలంగాణ ప్రజలు చీదరిస్తూ ప్రతిపక్షంలో కూర్చోబెడితే, సిగ్గు లేకుండా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఎస్పీకి రాజీనామా చేసి కేసీఆర్ సంకన చేరితే దాన్ని ఎలాంటి పొత్తు అనాలి!? ఒకవైపు కేసీఆర్ సంకన చేరిన వాళ్లంతా పదవులు అనుభవించిన వాళ్లంతా బీజేపీలోకి జంపు జిలానీలుగా మారుతుంటే ఇంకోవైపు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సరికొత్త రాజకీయానికి తెరలేపుతూ కేసీఆర్ తో జతకట్టి బి ఆర్ ఎస్ పి గా మారిపోయారు. మంచి పథకంతో ప్రవీణ్ కుమార్ రాజకీయ రంగప్రవేశం చేసిన కెసిఆర్ తో జతకట్టిన వాళ్ళ పరిస్థితి నేడు ఏమయ్యిందో ఒక్కసారి ఆయన కెందుకు అర్థం కావట్లేదో ప్రజలకు అర్థం కావట్లేదు. పావురం తాచుపాము కథ ఒక్కసారైనా చదువుకోలేదేమో వీళ్ళు... తాచుపాము చెట్టుపై ఉన్న పావురంతో స్నేహం చేసి పావురం లేని సమయంలో పావురం గుడ్లను తింటున్న తాచుపామును పసిగట్టిన పావురం దాని జీవితం సమాప్తం అయిపోయింది.. అన్నట్టుగా కేసీఆర్ తో జతకట్టిన ప్రతి ఒక్క రాజకీయ నేత పూర్తిగా తనను తాను బలి చేసుకోవాల్సిందే..!? రాజకీయ జీవితం కాదు కదా కనీసం బ్రతకడానికి కూడా బట్టలు ఉండవు! అనేది తెలంగాణ ప్రజలు చెబుతున్న మాట. ఈ మాత్రం ఆర్ఎస్పీకి ఎందుకు అర్థం కావట్లేదో!? ఆయన రాజకీయ విజ్ఞతకే తెలవాలి.

**అయినా జంపు జిలానీలు ప్రతి ఒక్క పార్టీలో ఉంటారు. కానీ మేడ్చల్ నియోజకవర్గ పరిధిలో వార్డు మెంబర్ల నుంచి మునిసిపల్ చైర్మన్ ల దాకా రెడ్డి సామాజిక వర్గంలోని నాయకులు పూర్తిగా బిజెపి తీర్థం పుచ్చుకుంటున్నారు. మొన్నటివరకు ఆయా నియోజకవర్గాలలో ఉన్న విలువైన భూములను కాజేసి ఏకంగా అక్రమ భవన నిర్మాణాలను కట్టేసి దోచుకున్న సొమ్ము చెరబట్టిన భూమి దాచుకున్న నగ నటరా ఆస్తి ఇవన్నీ కాపాడుకోవాలంటే మరొకసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వమే వస్తుందంటూ బిజెపిలోకి వెళ్లిన ఈ అవకాశవాద జంపు జిలాని రాజకీయ నాయకులను మేడ్చల్ నియోజకవర్గం ప్రజలు తరిమికొట్టాలి. అలాగే తెలంగాణ జిల్లాల్లోనే ప్రతి ఒక్క జంపు జిలానీలను పసిగట్టి వారిని ఎక్కడికక్కడ ఎండగట్టి ఎంపీ ఎలక్షన్లో జంపు జిలానీలకు కర్రు కాల్చి వాత పెట్టాల్సిందే! అంటూ తెలంగాణ ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారు.**

ఒక మాటలో చెప్పాలంటే రాజకీయ నాయకుడు ప్రతి నియోజకవర్గంలో ఓట్లు అడగడానికి వెళ్ళినప్పుడు మాత్రమే మర్యాదగా మాట్లాడుతున్నారు! కానీ ఎలక్షన్ అయిన తర్వాత వాళ్ళ భాష తీరు మారిపోయి, వాళ్ళ ప్రవర్తన పూర్తిగా అహంకారపూరితంగా ఉంటుంది. పోగొట్టుకున్న సొమ్మును ఎలాగైనా రాబట్టుకోవడానికి అడ్డమైన పనులకు శ్రీకారం చుడుతున్నారు. అందుకని రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలు ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఇలాంటి జంపు జిలానిలా భరతం పట్టాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా బిఆర్ఎస్ నుంచి బిజెపికి వెళ్లిన నేతలను రాజకీయ సన్యాసం చేసేలాగా ప్రజలు ఆలోచించుకొని ఓటు వేస్తే ఇంకొకసారి పార్టీ మారాలంటేనే ప్రతి ఒక్కరూ భయపడాలి. అలాగే టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వెళ్లిన నేతలను అలాగే కాంగ్రెస్ నుంచి బిజెపికి వెళ్లిన నేతలను ఇలా జంపు జిలానీలను ఎక్కడికి అక్కడ ఏరిపారేసి భరతం పట్టాలి. అయినా రాజ్యాంగం కల్పించిన హక్కు అని మాట్లాడే ఈ రాజకీయ శునకాలు, వ్యభిచారులు... ఇలాంటి వారికి రాజ్యాంగం అనుమతి ఒక రహదారిగా మారిపోయింది. తమ ఇష్టారాజ్యంగా నచ్చిన పార్టీలోకి వెళుతూ ఎల్లకాలం అధికారంలో ఉండాలనే దుర్బుద్ధికి ప్రజలే ఓటు ద్వారా సరైన సమాధానం చెప్పాలి.

**చివరిగా మహాప్రస్థానం శ్రీశ్రీ మాటలను మనసా వాచ స్మరించుకుంటూ......**
**స్మశాన లవంటి నిఘంటువులు దాటి**
**వ్యాకరణాల సంకెళ్లు విడిచి చందస్సుల సర్ప**
**పరిశ్రమంగం వదిలి అహంకారానికి**
**చరమగీతం పాడాలి...**
**అనాథ జీవులన్నీ సమాధులన్నీ అగోరించి**
**జంపు జిలాని బాగోతాన్ని**
**తూర్పారబడుతుంటే..**
**స్వర్గ విలయ హేమంత వసంత ద్వాంత కాంతి**
**విక్రాంతి వేళలో...**
**ఇదేమి కాలం, లోకం హిరణ్య నేత్రుని పద**
**ఘాతమున ప్రతిధ్వనించగా.. ఈ రణరంగ**
**కురుక్షేత్రమున కృద్ధ వృకోదరు గదా**
**ఘాతమున గజగజలాడించాలి....**
**శ్రీశ్రీ మాటలను ప్రజలందరూ వంట**
**పట్టించుకుని భూతాన్ని యజ్ఞోపవీతాన్ని**
**వైప్లవ గీతాన్ని నేను స్మరిస్తే పద్యం అరిస్తే**
**వాద్యం ఆనల వేదిక ముందు అస్త్ర నైవేద్యం**
**అంటూ మన ఓటు హక్కును నిక్కచ్చిగా**
**నిర్లజ్జగా ని సిగ్గుగా లోకాలు భవభూతి శ్లోకాలు**
**పరమేష్టి జూకాలు నా మహోద్రకాలు...**
**నా ఊహ ఛాంపవ్య మాల రసరాధ్య డోల**
**నావుల కేదార గౌళ అనే పదాల ఆక్రోశాన్ని**
**జీర్ణించుకొని బుద్ధి జీవులమై జంపు**
**జిలానీలకు కర్రు కాల్చి వాత పెట్టాల్సిందే...**
**జాగో ఓ టరా..... జాగో....**



**...కడారి శ్రీనివాస్**
**కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత**

## ఈసీ కీలక నిర్ణయం..

ఆదేశించింది. హిమాచల్ ప్రదేశ్, మిజోరం సాధారణ పరిపాలనా శాఖ కార్యదర్శులను కూడా తొలగించాలని ఎన్నికల సంఘం సోమవారం ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికలకు సంబంధించిన విధుల్లో పాల్గొనే అధికారులు మూడేళ్లపాటు ఒకేచోట పనిచేసినా లేక వారి సొంత జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్నట్లయితే వేరే ప్రాంతానికి బదిలీ చేయాలని సీఈసీ రాజీవ్ కుమార్ ఇదివరకే ఆదేశాలు జారీ చేశారు. అధికారుల బదులీకి సంబంధించి రాజీవ్ కుమార్ అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలను ఆదేశించినట్లు పీటీఐ రిపోర్ట్ చేసింది. పలు రాష్ట్రాల్లో మునిసిపల్ కమిషనర్లు, కొందరు అడిషనల్, డిప్యూటీ కమిషనర్లు ఈసీ ఆదేశాలను పాటించలేదు. దీనిపై సోమవారం సాయంత్రం 6 గంటలలోపు పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.దేశ వ్యాప్తంగా 7 దశలలో లోక్సభ ఎన్నికలతో పాటు 4 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, 26 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు మార్చి 16న ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఏపీ అసెంబ్లీ, లోక్ సభతో పాటు తెలంగాణ లోక్సభతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ స్థానానికి మే 13న ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు సీఈసీ రాజీవ్ కుమార్ రెండు రోజుల కిందట ప్రెస్ మీట్లో తెలిపారు.

## సుప్రీంకోర్టుకు కవిత

ఆస్తుల పత్రాలు, అప్రూవర్లుగా మారిన వారు ఇచ్చిన సమాచారం ఆమె ముందుంచి పలు చూపించి ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. కోర్టు ఆదేశాల మేరకు విచారణ మొత్తాన్ని అధికారులు వీడియో తీశారు. విచారణ అనంతరం నిబంధనల మేరకు ఆదివారం సాయంత్రం కవిత భర్త అనిల్ తో పాటు సోదరుడు కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, న్యాయవాది మోహిత్ రావులు ఈడీ కార్యాలయంలో ఆమెను కలిశారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కూడా ఈడీ కార్యాలయం వరకూ వచ్చినా వారు బయటే ఉండిపోయారు. ఢిల్లీ లిక్కర్ కేసులో మనీ లాండరింగ్ ఆరోపణలతో ఈ నెల 15న (శుక్రవారం) హైదరాబాద్ లోని ఆమె నివాసంలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. అనంతరం అదే రోజు సాయంత్రం ఆమెను అరెస్ట్ చేసి ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి తరలించారు. శనివారం ఉదయం వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆమెను రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. ఈడీ తరఫు న్యాయవాదులు కవితను 10 రోజుల కస్టడీకి అప్పగించాలని వాదించారు. ఇదే క్రమంలో ఆమెను అక్రమంగా అరెస్ట్ చేశారని కవిత తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తెచ్చారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం కవితను 7 రోజుల కస్టడీకి అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 23 వరకూ ఈడీ విచారణకు అనుమతించింది. అయితే, ఆమెను ప్రతీ రోజూ సాయంత్రం 6 నుంచి 7 గంటల మధ్యలో కలిసేందుకు కుటుంబ సభ్యులకు న్యాయస్థానం అనుమతించింది. అలాగే, ఇంటి నుంచి తెచ్చిన ఆహారం తీసుకునేందుకు సైతం వెసులుబాటు కల్పించింది.

## లెక్క తప్పిందా..?

పదవులు ఆశించిన నాయకులకు భంగపాటు తప్పలేదు. మంథని నియోజకవర్గం నుండి ఒక్కరికి మినహా ఎవరికీ నామినేటర్ పదవి రాలేదు.దాని వెనుక ఓ పెద్ద కారణం ఉందటా...? స్థానిక అసెంబ్లీ ఎన్నికల్లో కొంతమంది నాయకులు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేయడమే కాకుండా ఎన్నికల ఖర్చులకు ఇచ్చిన డబ్బుల్లో బరువు తగ్గించి కూడా చేతివాటం చూపించినట్టు శ్రీధర్ బాబుకు పలువురు చెప్పినట్లు సమాచారం. అదే కాక టిఆర్ఎస్ నాయకుడుకి టచ్ లో కోవర్ట్ గిరి చేసిన వారి పేర్లు సైతం శ్రీధర్ బాబుతో పాటు శీను బాబు వద్ద లిస్టు ఉన్నట్లు తెలిసింది. దాని వల్లనే మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కి రావాల్సిన మెజార్టీ కంటే చాలా తక్కువ మెజారిటీ రావడమే కాకుండా ప్రతిపక్ష నాయకుడికి 70000 వేల ఓట్లు రావడం గమ్మత్తైన విషయం అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.. ఇంటెలిజెన్స్ బ్యూరో పక్కా సమాచారంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆధారాలతో సహా సమాచారం అందజేసింది.. సుమారు 18 మంది ద్వితీయ శ్రేణి నాయకులు ప్రతిపక్షానికి కోవర్ట్ గిరి చేసారు దానికి తోడు కాటారం రోడ్ షోలో స్వయంగా మంత్రి శ్రీధర్ బాబు వెన్నుపోటు దారుల గురించి ప్రస్తావించడం కొసమెరుపు.. ఏది ఏమైనా నమ్మకద్రోహం అనేది జీవితాంతం మిగిలిపోతుంది. అటువంటి వ్యక్తుల తో కూడా ఎంతైనా జాగ్రత్త ఉండాలని క్రింది స్థాయి నాయకులు పేర్కొంటున్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం

- తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ డైరీని ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :**

తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టి జేయు) 2024 డైరీ ని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పౌర సంబంధాల శాఖ, రెవిన్యూ శాఖ మంత్రి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ 2024 డైరీ ని ఆవిష్కరించారు. ప్రభుత్వానికి ప్రజలకు జర్నలిస్టులు వారధిగా ఉండాలని, కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు పెద్దపీట వేస్తుంది అన్నారు. జర్నలిస్టుల సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వం లోనే తీరాయని ఇప్పటి ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులు అందరికీ న్యాయం చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. అనతంతరం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి జర్నలిస్టుల సమస్యలు వివరించగా ప్రభుత్వము లో చర్చిస్తా మన్నారు.తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు మాట్లాడుతూ 2012న ఏర్పాటు అయినా జర్నలిస్ట్ యూనియన్ తెలంగాణ ఏర్పాటు కోసం అనేక ప్రజా సమస్యల





పై పోరాటం చేసిందని 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఎక్కువగా నష్టపోయింది జర్నలిస్టుల న్నారు. కెసిఆర్ కు అనుకూలంగా ఉండే మీడియా సంస్థలకు యూనియన్ లకు తప్ప ప్రజా సమస్యల పై పోరాటం చేసే అనేక మంది జర్నలిస్టులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు.

ఈ ప్రజా ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరగా మంత్రి దానికి సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ డబ్ల్యూ జె పెద్దాపురం నరసింహ, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్, దాసన్న రాష్ట్ర కార్యదర్శి బర్ల శ్రీనివాస్, దశరథ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి బాపూరావు, ఎబి న్యూస్ చైర్మన్ బ్రహ్మం, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డి అశోక్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా, సిద్దిపేట జిల్లా కార్యదర్శి మరాటి కృష్ణమూర్తి, కామారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రసాద్, స్వామి, రాజేందర్,సాయి శరత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## సరియైన ధృవ పత్రాలు ఉంటేనే రిజిస్ట్రేషన్ చేయాలి

- భూములు అమ్మేటప్పుడు,కొనేటప్పుడు సరియైన పత్రాలు ఉంటే లావాదేవీలు చేయాలి
- ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 18 :**

డాక్యుమెంట్ రైటర్ లు,రియల్టర్లు భూ క్రయ విక్రయాల విషయంలో ఎక్కడ అక్రమాలు లేకుండా సహకరించాలని కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అన్నారు.కామారెడ్డి నియోజక వర్గ పరిధిలోని రియల్ ఎస్టేట్ వ్యాపారులు, డాక్యుమెంట్ రైటర్లతో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గంలో ఎక్కడ భూములు అమ్మినా కొన్నా డాక్యుమెంట్ రైటర్ లు సరియైన ధృవ పత్రాలు ఉంటేనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. రియల్టర్లు భూములు అమ్మేటప్పుడు,కొనేటప్పుడు సరియైన పత్రాలు ఉంటేనే లావాదేవీలు చేయాలని ఇలా చేస్తే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు.డాక్యుమెంట్ రైటర్ లు,రియల్టర్లు భూ క్రయ విక్రయాల విషయంలో ఎక్కడ అక్రమాలు లేకుండా సహకరించాలనీ అన్నారు.



## విద్యుత్ షాక్ తో వ్యక్తి యువకుడు మృతి

**కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 18 :**

కామారెడ్డి జిల్లాలోని రాజంపేట మండలం తలమడ్ల గ్రామానికి చెందిన యువకుడు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందారు.వివరాల్లోకి వెళితే తలమడ్ల గ్రామానికి చెందిన నర్మాల ప్రవీణ్ వయస్సు 32 సోమవారం ఉదయం ఇంటి దగ్గర మంచినీరు పట్టుకొనుటకు మోటారును బిగించే ప్రయత్నంలో విద్యుత్ షాక్ తగిలి మృతి చెందారు.మృతునికి భార్య నిఖిత,ఆరు నెలల కుమారుడు ఉన్నారు. భార్య పిర్యాదు మేరకు రాజంపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎంఈఓను సస్పెండ్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ, బీవీఎం విద్యార్థి సంఘాల నాయకులు

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :**



విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కామారెడ్డి ఎంఈఓ ఎల్లయ్య ను సస్పెండ్ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి కి ఎస్ఎఫ్ఐ బీవీఎం నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్,బీవీఎం రాష్ట్ర కార్యదర్శి జివియం విఠల్ మాట్లాడుతూ గర్గుల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను చితకబాది వాతలు వచ్చే విధంగా కొట్టిన ఉపాధ్యాయుల పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తే కొట్టిన ఉపాధ్యాయులకే వత్తాసు పలుకుతూ,విద్యార్థులను విద్యార్థి సంఘాలకు చెప్తారా అంటూ విద్యార్థులను భయభ్రాంతుల గురి చేస్తున్నారన్నారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల పైన పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం,ఎంఈఓ ప్రభుత్వ పాఠశాలలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు బ్రాండ్ అంబాసిడర్ గా ఉంటున్నారనీ. వాళ్లు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి వారికి వత్తాసు పలుకుతూ సరైన సదుపాయాలు లేక అధిక ఫీజులు వసూలు చేస్తూ ఐఐటీ,జేఈఈ తదితర పేర్లతో ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని,పలుమార్లు ఫిర్యాదు చేసిన ప్రవేట్ పాఠశాల యజమాన్యాలు ఇచ్చే మామూళ్లకు వాళ్లపై చర్యలు తీసుకోలేకపోతున్నారు.శ్రీ చైతన్య పాఠశాలను మూసివేసిన ఎంఈఓ ఎలాంటి పర్మిషన్ లేకుండానే అతనే మళ్లీ తరగతులు ప్రారంభించండి అని చెప్పడం సిగ్గుచేటన్నారు.శాంతినికేతన్ పాఠశాల పిల్లలను వేధిస్తున్నారు అని ఫిర్యాదు చేస్తే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా యజమాన్యానికి వత్తాసు పలుకుతూ ఇచ్చిన ఫిర్యాదును వెనక్కి తీసుకోమని పిల్లలను బెదిరిస్తున్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు వర్తిస్తూ పుతున్న ఎంఈఓ ని వెంటనే సస్పెండ్ చేయాలని,గర్గులు ఉన్నత పాఠశాలలో పిల్లలను కొట్టి చితకబాదిన ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భారతీయ విద్యార్థి మోర్చా జిల్లా అధ్యక్షులు పెరుమల్ల బుల్లెట్,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి హై స్కూల్ పరీక్ష కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్



**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 18 :**

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల,వాగ్దేవి హై స్కూల్లో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తనిఖీ చేశారు.పరీక్ష నిర్వహణ తీరు,విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించారు.కేంద్రాలలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు.పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.పరీక్షల నిర్వహణ తీరు పై సంతృప్తిని వ్యక్తం చేశారు. మొదటిరోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు.కామారెడ్డి జిల్లాలోని 62 పరీక్ష కేంద్రాలలో 11,962 మంది విద్యార్థులకు గాను 11,940 మంది విద్యార్థులు హాజరయ్యారు.22 మంది విద్యార్థులు గైరాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తెలిపారు.ప్రైవేట్ గా పరీక్ష రాయడానికి 24 మంది విద్యార్థులకు గాను ఐదుగురు హాజరయ్యారు.19 మంది గైరాజరైనట్లు పేర్కొన్నారు.

## మైన్స్, జియాలజీ జిల్లా అధికారిగా నాగేష్ బాధ్యతలు



**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 18 :**

నారాయణపేట జిల్లా నుండి బదిలీ పై వచ్చిన నగేష్ మైన్స్ అండ్ జియాలజీ సహాయ సంచాలకులుగా సోమవారం పదవి భాధ్యతలు చేపట్టారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.ఇక్కడ సహాయ సంచాలకులుగా పనిచేసిన క్రాంతి కుమార్ ఇటీవలే బదిలీ అయిన విషయం విదితమే.

# దోమకొండలో త్వరలో 100 పడకల దవాఖాన

- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :**



గడిచిన 15సంవత్సరాలుగా దోమకొండ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో అరకొర వసతులతో డాక్టర్లు,సిబ్బంది రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. నియోజక వర్గ ప్రజల అవసరాలను గుర్తించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గతంలో ఇక్కడ 30 పడుకుల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రి గా మార్చాలని కొరకు పలు దఫాలుగా గత ప్రభుత్వాన్ని ఇక్కడి సమస్యను విన్నవించారు కానీ లాభం లేకపోయింది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత షబ్బీర్ అలీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ దృష్టికి సోమవారం రోజు తీసుకువెళ్లి ఇక్కడి పరిస్థితులు ఆస్పత్రి అవసరం గురించి ఆరోగ్య శాఖ మంత్రితో వివరించి సమస్యను పరిష్కార దిశగా తీసుకెళ్లారు ఎన్నికల కోడ్ రావడంతో వంద పడకల ఆసుపత్రి ఆదేశాలు పెండింగ్ పడ్డాయి ఎన్నికల తర్వాత దోమకొండకు 100 పడకల ఆసుపత్రి వచ్చే అవకాశం ఉంది.

## నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న అధికారులు




**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 18 :**

జిల్లాలోని రాజంపేట మండలంలోని తలమడ్ల,శివాయిపల్లి,ఆరేపల్లి,పోందుర్తి గ్రామాల్లో అకాల వర్షంతో వడగళ్ల వానతో నష్టపోయిన పంట పొలాలను వ్యవసాయ అధికారులు సోమవారం పరిశీలించారు.వర్షంతో కూడిన ఈదురు గాలులతో వరి,మొక్కజొన్న,కూరగాయ పంటలు ధ్వంసం అయ్యాయి.కామారెడ్డి జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు అపర్ణ మాట్లాడుతూ భూగర్భ జలాల నీటిమట్టం పడిపోయి,బోర్లు ఎత్తిపోతుండడంతో పంటలకు నీరు అందక ఎండిపోతున్న పరిస్థితులలో వర్షం కొంత ఊరటనిచ్చిన,వడగళ్ల వాన పంటకు నష్టం చేసిందన్నారు.నష్టపోయిన పంట వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపుతామని రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ రైతులు,వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీకాంత్,మన్యుష పాల్గొన్నారు.

## అధైర్య పడకండి అండగా ఉంటా...

- ఎన్నికలలో గెలుపు ఓటములు సహజం..
- కష్టం ఎక్కడుంటే అక్కడ మొదటగా వినబడే పేరు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి పేరు..
- ఎల్లారెడ్డి నియోజకవర్గంలో వడ్డేపల్లి సుభాష్ రెడ్డి స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు నిరంతరం కొనసాగుతాయి
- ప్రమాదవశాత్తు గుడిసె కాలిపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన వడ్డేపల్లి సుభాష్ రెడ్డి



**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 18 :**

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో లింగంపేట్ మండలంలో సజ్జన్ పల్లి గ్రామంలో నీల పోచయ్య గుడిసె ప్రమాదవశాత్తు కాలిపోవడంతో విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న బిజెపి ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ కంటెస్టెడ్ కాండిడేట్ వడ్డేపల్లి సుభాష్ రెడ్డి అక్కడికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పి కుటుంబానికి 25 కిలోల బియ్యం బస్తాను అదేవిధంగా నిత్యవసర వస్తువుల కోసం ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.అనంతరం వెంటనే సంబంధిత అధికారులకు మాట్లాడి వెంటనే ఇల్లును మంజూరు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

# అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

- మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :**



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల్ భూంపల్లి అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వము నష్టపరిహారం చెల్లించాలని ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు కోరారు సోమవారం సదాశివనగర్ మండలంలోని ఆయా గ్రామాల్లో అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న వరి పంటలను రైతులతో కలిసి పరిశీలించారు చేతికి వచ్చే దశలో వర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే వ్యవసాయ శాఖ అధికారులతో పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు వరి పంట వానల వల్ల వడ్లు రాలిపోయాయి అన్నారు రాత్రింబవళ్లు కష్టపడి వంట సాగు చేసుకున్న రైతులకు అకాల వర్షాలు ఒక శాపంగా మారాయని ఆయన పేర్కొన్నారు.

## ప్రజా సేవ కోసమే..

ఉద్యమ నేత, బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కేసీఆర్ నాయకత్వంలో పని చేసే అవకాశం రావడం చాలా ఆనందంగా ఉంది. తెలంగాణ భవన్కు సాదరంగా ఆహ్వానించి, అక్కున చేర్చుకున్న బీఆర్ఎస్ నాయకత్వానికి హృదయపూర్వక వందనాలు. నన్ను నమ్మి చివరి వరకు నాతో ప్రయాణం చేసేందుకు వచ్చిన ఆప్తులకు కూడా ధన్యవాదాలు. నన్ను అక్కున చేర్చుకుని ఇంత దూరం నడిపించిన తెలంగాణ ప్రజానీకానికి పాదాభివందనాలు తెలిపారు ఆర్ఎస్పీ. తెలంగాణ వాదం, బహుజన వాదం రెండూ ఒక్కటే. ప్రాణహిత, గోదావరి నదులు కలిసినట్లు,కృష్ణా,తుంగభద్ర నదులు ఏ విధంగా కలుస్తాయో.. ఆ మాదిరిగానే తెలంగాణ వాదం, బహుజన వాదం ఒక్కటే. తరతరాలుగా అణిచివేతకు గురైన తెలంగాణకు కేసీఆర్ విముక్తి కల్పించారు. బహుజనులు కూడా అణిచివేతకు గురయ్యారు. వారికి విముక్తి కల్పించి వారిని వెలుగు వైపు నడిపించింది బహుజన వాదం అని ఆర్ఎస్పీ తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ గత పదేండ్లలో స్వర్ణయుగాన్ని చూసింది. తెలంగాణ అభివృద్ధి కోసం గొప్ప పునాది వేయబడింది. కేసీఆర్ అధికారంలో లేరు కానీ ప్రజల గుండెల్లో ఉన్నారు. చాలా మంది చాలా మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ను వీడి వెళ్లిపోతున్నారు. కానీ మీరు బలగంగా వచ్చారని బీఆర్ఎస్ సీనియర్లు అన్నారు. బహుజన వాదం అంటే స్వార్థపరులు ఉండేది కాదు. బహుజనులు స్వార్థం కోసం రారు. సంపాదన కోసం రారు. బహుజన వాదులంతా కేసీఆర్ వెంట నడవాలని నిర్ణయించుకున్నారు. తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని నిర్ణయించుకుని వచ్చాం అని ఆర్ఎస్పీ తెలిపారు. ఈ మూడేండ్లు తన వెంటన నడించిన వారందరికీ చెబుతున్నాను. నా గుండెల్లో బహుజన వాదం ఉంది. మహనీయుల త్యాగాలు ఉన్నాయి. తెలంగాణ అమరవీరుల త్యాగాల సారాంశం ఉన్నది. వారు చూపించిన దిశ వైపే నడుస్తాను. నాలో ఎలాంటి స్వార్థం లేదు. దయచేసి నన్ను అర్థం చేసుకోండి. నా గుండెల్లో త్యాగధనులు చూపించిన దిశనే ఉంది. ఆ దిశలోనే నడుస్తాను అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.



# ఒకపక్క తండ్రి మరణం.. మరొకక్క పర్సుతో సమానం

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :**

కామారెడ్డి జిల్లా నసుల్లాబాద్ మండల కేంద్రంలో సోమవారం విషాద ఘటన చోటు చేసుకుంది.ఘటనకు చెందిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి మండల కేంద్రానికి చెందిన దండు శ్రీను వృత్తి రీత్యా గ్రామపంచాయతీ కార్మికుడు. అతని కుమార్తె దండు స్రవంతి పదో తరగతి పూర్తి కావచ్చింది. ఉదయం లేచి పదో తరగతి పరీక్షకు వెళ్లాల్సిన కుమార్తెకు కావాల్సిన పాడ్,పెన్ను తదితర వస్తువులను తెచ్చి నువ్వు పరీక్షలు బాగా రాయాలి బిడ్డ అని ఆశీర్వదించాడు. అయితే ఒక గదిలో పరీక్షల కోసం చదువుకుంటున్న కూతురికి మరో గదిలో పడుకున్న తండ్రి గుండెపోటుతో మరణించిన విషయం తెలిసింది. దీంతో తీవ్ర విషయంలో మునిగిన పోయిన కుమార్తె గుండె నిబ్బరం చేసుకుని కన్నీరు కారుస్తూ పరుచుకు హాజరైంది.

# వివాహిత అదృశ్యం



**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :**

నార్ల అశ్విని (21) వృత్తి గృహిణి,స్వస్థలం గంగస్థన్, ఫేస్ 2 నిజామాబాద్ కు చెందిన వివాహిత ప్రస్తుతము పీర్జాదిగూడ, హైదరాబాదులో నివాసం ఉంటున్నారు.అయితే ఈనెల 13 రాత్రి 9:30 సమయంలో తన భర్త విజయ్ కుమార్ తో కలిసి హైదరాబాద్ నుండి కామారెడ్డికి వచ్చి,కామారెడ్డి కొత్త బస్టాండ్ లో దిగిన తర్వాత,ఆమె తన స్నేహితురాలైన అనురాధ వాళ్ల ఇంటికి వెళ్తానని చెప్పి ఆమెతో పాటు వెళ్ళగా,భర్త విజయ్ కుమార్ నిజామాబాద్ వెళ్లారు. విజయ్ కుమార్ తన భార్యకు ఫోన్ చేయగా ఫోన్ కలవలేదు మరియు అనురాధకు కూడా ఫోన్ చేస్తే ఆమె ఫోన్ కలవక పోయేసరికి,అశోక్ నగర్ లో ఉన్న అనురాధ ఇంటికి వెళ్లి చూడగా ఇంటికి తాళం వేసి ఉన్నట్లుగా,గమనించిన విజయ్ తదుపరి తన భార్య కనిపించకుండా పోయింది అని భర్త విజయ్ కుమార్ ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేయడం జరిగింది.ఆమె ఆచూకీ తెలిసిన ఎవరైనా పోలీస్ స్టేషన్ కామారెడ్డి టౌన్ నందు తెలియపరచగలరు అని పత్రిక మూలంగా తెలిపారు.

# మహిళా అదృశ్యం



**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :**

కామారెడ్డి టౌన్ అశోక్ నగర్ కాలనీకి చెందిన ఉప్పరి లక్ష్మీదేవి,(40) ఆమె,భర్త తో గత వారం రోజుల నుండి సంసార విషయములో జరుగుతున్న గొడవలను దృష్టిలో ఉంచుకొని,ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో బయట పని ఉందని చెప్పి, ఇంట్లో నుంచి వెళ్ళిపోయి తిరిగి సాయంత్రమైనా ఇంటికి రాకపోయేసరికి,ఆమె కూతురైన ఉప్పరి అంజలి పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా,కేసు నమోదు చేయడం జరిగింది.ఈమె ఆచూకీ తెలిసిన ఎవరైనా కామారెడ్డి పోలీస్ స్టేషన్ నందు తెలియజేయగలరు అని తెలిపారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

- మేడ్చల్ జిల్లా కొల్తుర్ గ్రామంలో ఘటన
- వ్యక్తి మృతి పట్ల అనుమానం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యుల ఆందోళన




**జయభేరి, మార్చి 18 :**

చేపల వేటకు వెళ్లి ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మండలం కొల్తూరు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గుర్రాలస్వామి, కొండ అశోక్, దొరవారి కృష్ణ ముగ్గురు స్నేహితులు. వీరు కలిసి లాల్ గడి మలక్ పేట్ మల్క చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లారు.ముందుగా మద్యం సేవించి చేపల వేటకు వెళ్లారు.కాగా కొండ అశోక్,దొరవారి కృష్ణ ఇంటికి తిరిగి రాగా గుర్రాల స్వామి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో వెతుకగా ఆచూకీ లభించలేదు.కాగా మల్క చెరువులో మృతదేహం ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికి తీశారు. అయితే కుటుంబ సభ్యులు మాత్రం స్వామి మృతిపై అనుమానం వ్యక్తం చేస్తు కొండ అశోక్ ఇంటి ముందు మృతదేహంతో ఆందోళన నిర్వహించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తుర్కపల్లి పోలీసులు వెల్లడించారు.

# షిప్పింగ్.. లాజిస్టిక్స్‌పై అంతర్జాతీయ సదస్సు

- ICSL 2024 సదస్సు ల్యాండ్‌లాక్డ్ స్టేట్స్‌లో అవకాశాలు, పరిమితులపై దృష్టి పెడుతుంది

**జయభేరి, హైదరాబాద్, మార్చి 18:**

FTCCI, భారత ప్రభుత్వం యొక్క MSME శాఖ మద్దతుతో మార్చి 22వ తేదీన నగరంలో నోవోటెల్, HICCలో షిప్పింగ్, లాజిస్టిక్స్ (ICSL)పై అంతర్జాతీయ సదస్సును నిర్వహించనుంది. FTCCI ప్రకారం, పరిశ్రమలో మెరుగైన లాజిస్టిక్స్ నిర్వహణను సులభతరం చేయడంలో వినూత్న ఆలోచనలను పంచుకోవడానికి ఇది మల్టీడిసిప్లినరీ మెగాకాన్ఫరెన్స్. వాణిజ్యం, వాణిజ్యం సరిహద్దులను అధిగమించే ఒకదానితో ఒకటి అనుసంధానించబడిన ప్రపంచంలో, షిప్పింగ్, లాజిస్టిక్స్ పాత్ర ఎంతో ముఖ్యం. ఈ కీలక రంగాలలోని తాజా పురోగతులు, సవాళ్లు, అవకాశాలను పరిశోధించడానికి ఈ సమావేశం ప్రయత్నిస్తుంది, అంతర్దృష్టితో కూడిన చర్చలు, వినూత్న పరిష్కారాలకు మార్గం సుగమం చేస్తుంది.

ICSL 2024 ల్యాండ్‌లాక్డ్ స్టేట్స్(భూపరివేష్టిత రాష్ట్రంలో) అవకాశాలు, పరిమితులపై దృష్టి పెడుతుంది. ల్యాండ్‌లాక్డ్ స్టేట్స్ నిర్దిష్ట లాజిస్టిక్ పరిమితులను ఎదుర్కొంటాయి, అంతర్జాతీయ మార్కెట్‌లను యాక్సెస్ చేయడానికి గేట్‌వే పోర్ట్‌లకు హేతుబద్ధమైన కనెక్టివిటీ లేకపోవడం వల్ల ఉత్పన్నమవుతుంది. ఇది వాణిజ్య వ్యయాన్ని గణనీయంగా పెంచుతుంది, గ్లోబల్ ట్రేడింగ్ సిస్టమ్‌లో వారి ప్రభావవంతమైన ఏకీకరణను నిరోధించడంలో కీలకమైన అంశం. ల్యాండ్‌లాక్డ్ స్టేట్స్ యొక్క భౌగోళిక సవాళ్లు తరచుగా బలహీనమైన రవాణా రవాణా మౌలిక సదుపాయాలతో కలిసి ఉంటాయి. అయితే, కొన్ని సానుకూల పరిణామాలు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వ అవగాహన సర్వే ప్రకారం, 2019తో పోలిస్తే తెలంగాణ రాష్ట్రంలో రోడ్ల నాణ్యత, టెర్మినల్, లాజిస్టిక్స్ ఖర్చు, నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్ లభ్యత వంటి పారామితులలో సగటు స్కోర్లు మెరుగుపడ్డాయి.

లాజిస్టిక్స్(సేవలు, సామగ్రిని పంపిణీ చేసే విధానం) యొక్క మారుతున్న ముఖాన్ని ఈ సమావేశంలో చర్చించనున్నారు. వచ్చే ఐదు నుంచి పదేళ్లలో లాజిస్టిక్స్ పరిశ్రమ ఎలా రూపుదిద్దుకుంటుంది? పరిశ్రమ ఎదుర్కొంటున్న ప్రధాన అంతరాయాలు ఏమిటి?





లాజిస్టిక్స్ కంపెనీలు అపూర్వమైన మార్పును ఎదుర్కొంటున్నాయి. డిజిటలైజేషన్, కస్టమర్ అంచనాలు అభివృద్ధి చెందుతాయి. కొత్త సాంకేతికతలు ఎక్కువ సామర్థ్యాన్ని, మరింత సహకార ఆపరేటింగ్ మోడల్‌లను ఎనేబుల్ చేస్తున్నాయి. వారు ఇప్పుడు స్పష్టంగా కనిపించడం ప్రారంభించిన మార్గాల్లో పరిశ్రమను కూడా పునర్నిర్మిస్తున్నారు. కొత్తగా ప్రవేశించేవారు, వారు స్టార్టప్‌లు లేదా పరిశ్రమ యొక్క కస్టమర్‌లు, సరఫరాదారులు కూడా ఈ రంగాన్ని శాశిస్తున్నారు . లాజిస్టిక్స్ యొక్క భవిష్యత్తు మరింత విభిన్న నైపుణ్యాల ద్వారా నడపబడుతుంది. డెలివరీ యొక్క అత్యంత సవాలు, ఖరీదైన చివరి మైలు, ప్రత్యేకించి, ప్లాట్‌ఫారమ్, క్రౌడ్‌షేరింగ్ సొల్యూషన్‌ల వంటి కొత్త సాంకేతికతలను ఉపయోగించడం ద్వారా మరింత విచ్ఛిన్నమవుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఎంపిక చేయబడిన స్పీకర్లు, ప్యానెలిస్ట్‌లు తమ నైపుణ్యం, అనుభవాలు, పరిశోధన ఫలితాలను పంచుకుంటారు, షిప్పింగ్, లాజిస్టిక్స్ ప్రపంచాన్ని ఆధారం చేసే క్లిష్టమైన వెబ్‌పై సమగ్ర అవగాహనను పెంపొందించుకుంటారు. ఉపయోగపడే చర్చలు, MSMEలు, ఈ సేవలు & సౌకర్యాలను పొందడం ద్వారా వారి కంపెనీ యొక్క లాజిస్టిక్స్ వ్యయాన్ని నియంత్రణలో ఉంచుకోగల్గుతాయి. తెలంగాణలో లాజిస్టిక్స్ విజయానికి సంబంధించిన కేస్ స్టడీస్, మల్టీమోడల్ కనెక్టివిటీ కోసం నేషనల్ మాస్టర్ ప్లాన్, కస్టమ్స్ సులభతర నిర్వహణ, కోల్డ్ చైన్ ఇన్‌ఫ్రా మరియు మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్క్‌లు, అంతరాయాలతో వ్యవహరించడం వంటి కొన్ని అంశాలు రోజువారీ సమావేశంలో చర్చించబడతాయి. సర్వీస్ డెలివరీతో ఖర్చు ప్రభావాన్ని సమతుల్యం చేయడం, రాష్ట్ర & కేంద్ర ప్రభుత్వ విధానాల నుండి ప్రోత్సాహకాలను అర్థం చేసుకోవడం, ఓడరేవులకు మెరుగైన ప్రాప్యతను సృష్టించడం, AI, బ్లాక్ చైన్ మొదలైన తదుపరితరం సాంకేతికతలను ప్రభావితం చేయడం మున్నగునవి చర్చించబడతాయి.

## అంగరంగ వైభవంగా శ్రీ మల్లిఖార్జున స్వామి కల్యాణోత్సవం

# వేడుకలకు పోటెత్తిన భక్త జనం

- స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఈటెల, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, వజ్రేష్ యాదవ్, నక్క ప్రభాకర్ గౌడ్

**జయభేరి, మార్చి 18 :**



మేడ్చల్ జిల్లా శామీర్పేట లోని శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి జాతర అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద గొల్ల యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలోభాగంగా భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం, అగ్నిగుండాలు, బోనాలు, ఒడి బియ్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. అదేవిధంగా ఆలయం వద్ద భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.కాగా స్వామివారి కల్యాణోత్సవం కార్యక్రమంలో బిజెపి మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ లు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక మంగళవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఒగ్గు కథ మరియు ఎల్లమ్మ, గాలి పోచమ్మ, శ్రీ సౌడమ్మ, మంద పోచమ్మ, కొండ పోచమ్మ అమ్మవార్లకు బోనాలు సమర్పణ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మేకల కుమార్, కోశాధికారి, మాజీ ఉప సర్పంచ్ నర్ల రమేష్ యాదవ్, చీర్ల వెంకటేష్, పెద్ద గొల్ల సత్తయ్య, శ్రీరాముల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, సొసైటీ వైస్ చైర్మన్ మ్యాకల ఐలయ్య యాదవ్, మాజీ ఎంపిటిసి మ్యాకల మహేందర్ యాదవ్, కమిటీ సభ్యులు, యాదవ సంఘం కులస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# పేకాట స్థావరంపై ఎస్వోటీ పోలీసుల దాడి

**జయభేరి, మార్చి 18 :**

పేకాట స్థావరంపై ఎస్వోటీ పోలీసులు దాడులు చేశారు. ఈ సంఘటన శామీర్ పేట్ పరిధిలో సోమవారం వెలుగు చూసింది. నమ్మదగిన సమాచారం మేరకు శామీర్ పేట్ లోని ఓ రిసార్ట్స్ లో పేకాట స్థావరంపై దాడులు చేశారు. ఈ దాడిలో 8 మంది పేకాట రాయుళ్ళతో పాటు రూ.41 వేలు నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసును శామీర్ పేట్ పోలీసులకు అప్పగించిన ఎస్ఐవోటీ పోలీసులు.

# చెరువులను అన్యాక్రాంతం చేస్తే సహించేది లేదు



**జయభేరి, మార్చి 18 :**

చెరువులను అన్యాక్రాంతం చేస్తే సహించేది లేదని తూంకుంట మున్సిపాలిటీ కమిషనర్ వెంకట గోపాల్ అన్నారు. తూంకుంట పెద్ద చెరువుకు ఎఫ్ టి ఎల్ ఏర్పాటు చేయమని పై అధికారుల ఆదేశాల మేరకు సోమవారం చెరువు సందర్శించారు. మున్సిపాలిటీ పరిధిలోని తూంకుంట పెద్ద చెరువుకు ఎఫ్ టి ఎల్ బఫర్ ను గుర్తించి హద్దులు ఏర్పాటు చేశారు. బఫర్ మార్కింగ్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపాలిటీ టీపీవో కరుణాకర్, ఇరిగేషన్ ఏఈ ప్రశాంత్, ఆర్ఐ కుమార్, సర్వేయర్ యాదగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

# వీధి కుక్కల స్వైర విహారం

- బెంబేలెత్తిపోతున్న అద్రాస్ పల్లి ప్రజలు

**జయభేరి, మార్చి 18 :**



వీధి కుక్కలు రెచ్చిపోతున్నాయి. నిత్యం ఏదో ఒక చోట చిన్నారులపై వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఆదివారం అద్రాస్ పల్లి గ్రామానికి చెందిన 18 నెలల పాప ( రుష్మిత సాయి) అడుకుంటుండగా వీధి కుక్కలు పాపపై దాడికి పాల్పడాయి . కుక్కలు చుట్టుముట్టి పాపను ముఖం ఇతర భాగాలపై కరిచి ఘోరంగా దాడి చేశాయి . గమనించిన స్థానికులు కుటుంబీకులు కుక్కలను చదరగొట్టి పాపను చికిత్స నిమిత్తం నీలోఫర్ ఆసుపత్రికి తరలించామని పాప తండ్రి తెలిపారు. చికిత్స నిమిత్తం డబ్బులు లేవని తండ్రి కరుణాకర్ బోరను విలపిస్తున్నాడు. గతంలో సైతం ఇలాంటి ఘటనలు జరిగాయని స్థానికులు చెబుతున్నారు. వీధి కుక్కల దాడుల్లో పలువురు గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటనలు వెలుగు చూస్తున్న అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీధి కుక్కల సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలమౌతున్నారని ఆరోపిస్తున్నారు.


ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కల బారి నుంచి ప్రజలను కాపాడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా కాల్వ సుజాత

- ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్గా కాల్వ సుజాతను నియమించడం పట్ల ఇమ్మడి భద్రయ్య రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

**జయభేరి, దేవరకొండ :**





తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ తొలి చైర్మన్ గా కాల్వ సుజాతను నియమించడం పట్ల దేవరకొండ పట్టణానికి చెందిన ఇమ్మడి భద్రయ్య LIC Agent గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం దేవరకొండ ఉపాధ్యక్షులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఆర్యవైశ్య సమాజాన్ని గుర్తించి, ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్గా కాల్వ సుజాతను నియమించడం పట్ల ఇమ్మడి భద్రయ్య రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా ఆర్యవైశ్య సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఆర్యవైశ్యులు వ్యాపార రంగంతో పాటు రాజకీయరంగంలో కూడా రాణించే విధంగా చేస్తున్న కృషికి తెలంగాణ ప్రభుత్వానికి ఆర్యవైశ్యుల మద్దతు కూడా ఉంటుందని పేర్కొన్నారు. ఆర్య వైశ్యులు రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో మరిన్ని పదవులు పొందే విధంగా ప్రతి ఒక్కరూ పరస్పర సహకారం అందించుకుంటూ రాజకీయాల్లో ఎదగాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆర్యవైశ్యులు ఆర్యవైశ్య కార్పొరేషన్ అందించే సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# ఎన్నికల కోడ్ అతిక్రమిస్తే చర్యలు

- సభలు, సమావేశాలకు అనుమతి తప్పనిసరి - మూడు చింతల పల్లి తహసీల్దార్ వెంకట నర్సింహారెడ్డి



**జయభేరి, మార్చి 18 :**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి ఈ కోడ్ అమల్లోకి వచ్చిందని మూడుచింతల పల్లి తహసీల్దార్ వెంకట నర్సింహారెడ్డి తెలిపారు. ఈ మేరకు తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కోడ్ అమల్లో ఉన్నందున ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో పార్టీలకు సంబంధించిన కటౌట్లు, బ్యానర్లు, ఫోటోలు, జెండాలను తొలగించాలని సూచించారు. అదేవిధంగా పార్టీ నేతలు సభలు, సమావేశాలు నిర్వహించాలంటే తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.






# మలినేని గోపీచంద్‌తో బాలకృష్ణ సినిమా..

వరుస హిట్లతో దూసుకుపోతున్నారు నందమూరి బాలకృష్ణ. ప్రస్తుతం ఆయన బాబీ(కె.ఎస్.రవీంద్ర) దర్శకత్వంలో ఓ చిత్రం చేస్తున్న విషయం తెలిసిందే. ఎన్నికల కారణంగా ఈ సినిమా షూటింగ్‌కి బాలకృష్ణ బ్రేక్ ఇచ్చినట్టు తెలుస్తున్నది. ఈ లోపు బాలకృష్ణ లేని సన్నివేశాలతో పాటు పనిలో పనిగా పోస్ట్‌ప్రొడక్షన్ కూడా కానిచ్చేస్తున్నారు చిత్రయూనిట్. ఇదిలావుంటే.. ఈ సినిమా తర్వాత బాలకృష్ణ చేసే సినిమా విషయంలో చాలా వార్తలు వినిపిస్తున్నాయి. 'అఖండ2' చేస్తారని చాలామంది అంటున్నారు. అయితే.. ఊహించని విధంగా మలినేని గోపీచంద్ కథకే బాలయ్య పచ్చజెండా ఊపేశారని విశ్వసనీయ సమాచారం. వీరిద్దరి కలయికలో వచ్చిన 'వీరసింహారెడ్డి' ఎంతటి విజయాన్ని సాధించిందో తెలిసిందే. ఇటీవల గోపీచంద్ ఓ పవర్‌ఫుల్ కథ బాలయ్యకు వినిపించారట. ఆ కథ ఆయనకు విపరీతంగా నచ్చడంతో ఓకే అన్నారని తెలిసింది. మైత్రీమూవీ మేకర్స్ వారు ఈ చిత్రాన్ని నిర్మించబోతున్నట్టు తెలుస్తున్నది. ఇంకా ఈ సినిమాకు చెందిన మిగతా వివరాలు తెలియాల్సివుంది.



# విరామం లేని ప్రయాణం

మరాఠీ భామ మృణాల్ ఠాకూర్‌ను అదృష్ట నాయికగా అభివర్ణిస్తున్నారు. తొలుత మాతృభాషలో, ఆ తర్వాత హిందీలో సినిమాలు చేసినప్పటికీ ఆశించిన గుర్తింపును సంపాదించుకోలేకపోయిందీ భామ. తెలుగులో అరంగేట్ర చిత్రం 'సీతారామం'తోనే ఈ అమ్మడి దశ తిరిగింది. ప్రస్తుతం మృణాల్ ఠాకూర్ వరుస విజయాలతో దూసుకుపోతున్నది. విజయ్ దేవరకొండ సరసన ఆమె నటించిన 'ఫ్యామిలీ స్టార్' చిత్రం ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది మృణాల్. గత రెండేళ్లుగా విరామం లేకుండా పనిచేస్తున్నానని, ఒక్కోసారి నిద్రకు కూడా సరైన సమయం ఉండటం లేదని చెప్పింది. 'నా ఫ్యామిలీతో గడపడానికి కూడా సమయం చిక్కడం లేదు.

అయితే వర్క్‌లో బిజీగా ఉండటాన్ని ఎంజాయ్ చేస్తున్నా. ప్రతి సినిమాలో నా బెస్ట్ పర్‌ఫార్మెన్స్ ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నా' అని చెప్పుకొచ్చింది. కెరీర్ ఆరంభం నుంచి వైవిధ్యమై కథలను ఎంచుకొని ప్రయాణం సాగిస్తున్నానని, మంచి పాత్రల ద్వారా ప్రేక్షకుల హృదయాలను గెలుచుకోవాలన్నదే తన అభిమతమని మృణాల్ ఠాకూర్ పేర్కొంది.



# ఎన్టీఆర్ జోడీగా ఆర్‌ఆర్‌ఆర్ భామ

'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రం ద్వారా తెలుగులో అరంగేట్రం చేసింది బాలీవుడ్ నాయిక అలియాభట్. సీత పాత్రలో ఆమె అభినయం అందరిని ఆకట్టుకుంది. తాజా సమాచారం ప్రకారం ఈ భామ మరోమారు ఎన్టీఆర్ సరసన నటించనున్నట్లు తెలిసింది. యశ్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న 'వార్2' చిత్రం ద్వారా ఎన్టీఆర్ బాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో ఆయన హృతిక్ రోషన్‌తో కలిసి నటించనున్నారు. ఇప్పటికే సినిమా చిత్రీకరణ కొంత భాగం పూర్తయింది. ఏప్రిల్ నెలలో మొదలయ్యే కొత్త షెడ్యూల్‌లో ఎన్టీఆర్ జాయిన్ కాబోతున్నారు. ఈ సినిమా కోసం ఆయన రెండు నెలల పాటు డేట్స్ కేటాయించారని తెలిసింది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో ఎన్టీఆర్‌తో జోడీగా అలియాభట్‌ను ఎంపిక చేశారని బాలీవుడ్ వర్గాల్లో వినిపిస్తున్నది. 'ఆర్‌ఆర్‌ఆర్'తో హిట్ జోడీగా పేరు తెచ్చుకున్న ఎన్టీఆర్‌అలియాభట్ మరోమారు వెండితెరపై ఆ మ్యాజిక్‌ను రిపీట్ చేయబోతున్నారని అంటున్నారు. ప్రస్తుతం అలియాభట్ హిందీ 'జిగ్రా' చిత్రంలో నటిస్తున్నది.



# ముక్కాలా ముకాబ్‌లా రిటర్న్స్.. రీ రిలీజ్‌కు సిద్ధమవుతున్న ప్రేమికుడు

30ఏళ్ల క్రితం విడుదలైన ప్రభుదేవ 'ప్రేమికుడు' సినిమా ఓ సంచలనం. శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో ఏఆర్ రెహమాన్ పాటలు, ప్రభుదేవా నృత్యాలు, శంకర్ దర్శకత్వ ప్రతిభ, కథానాయిక నగ్మా అందచందాలు కుర్రకారుని థియేటర్లకు పరుగులు పెట్టించాయి. మహాగాయకుడు స్వర్గీయ ఎస్పీబాలసుబ్రహ్మణ్యం ఇందులో ప్రభుదేవ తండ్రిగా ప్రత్యేక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. తమిళంలో రూపొందిన ఈ చిత్రం తెలుగులో కూడా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఇందులోని పాటలకు ఇప్పటి యువతరం కూడా డ్యాన్సులేస్తుంటారంటే 'ప్రేమికుడు' కెపాసిటీ అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం రీ రిలీజ్‌ల ట్రెండ్ నడుస్తున్న నేపథ్యంలో 'ప్రేమికుడు' త్వరలో రీ రిలీజ్ కానుంది. రమణ, మురళీధర్ ఈ సినిమాను రీరిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ కె.ప్రసన్నకుమార్, కోశాధికారి రామసత్యనారాయణ, దర్శకులు ముప్పలనేని శివ, శివనాగు అతిథులుగా హాజరై రీరిలీజ్ కానున్న 'ప్రేమికుడు' మళ్లీ ఘన విజయం సాధించి నిర్మాతలకు లాభాల పంట పండించాలని అభిలషించారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com